**182వ అధ్యాయం**

# ١٨٢ ـ بَابُ اسْتِحْبَابِ تَحْسِينِ الصَّوْتِ بِالْقُرْآنِ وَطَلَبِ الْقِرَاءَةِ مِنْ حَسَنِ الصَّوْتِ وَالاسْتِمَاعِ لَهَا

# ఖుర్‌ఆన్‌ను మధురాతి మధురంగా పారాయణం చేయటం అభిలషణీయం, మధురంగా పారాయణం చేసే వారిచేత ఖుర్‌ఆన్ చదివించుకొని మరీ వినటం, దాన్ని శ్రద్ధగా ఆలకించటం....

١٠٠٤ ـ عَنْ أَبِي هُرَيْرَةَ رضيَ اللهُ عنه قال: سمعتُ رسولَ اللهِ ﷺ يقولُ: «مَا أَذِنَ اللهُ لِشَيْءٍ مَا أَذِنَ لِنَبِيٍّ حَسَنِ الصَّوْتِ يَتَغَنَّى بِالْقُرْآنِ يَجْهَرُ بِهِ» متفقٌ عليه. مَعْنَى «أَذِنَ اللهُ» أي: اسْتَمَعَ، وَهُوَ إِشَارَةٌ إِلى الرِّضَا وَالْقَبُولِ.

1004. దైవప్రవక్త (సల్లం) ఈ విధంగా ప్రవచిస్తుండగా తాను విన్నానని హజ్రత్ అబూహురైరా (రజి) తెలియజేశారు: సుమధుర స్వరంతో గొంతెత్తి ఖుర్‌ఆన్ పారాయణం చేసే దైవప్రవక్త కంఠ స్వరాన్ని శ్రద్ధగా ఆలకించినట్లుగా దేవుడు మరే స్వరాన్నీ ఆలకించడు.

(బుఖారీ-ముస్లిం)

'అజినల్లాహు' అంటే చెవులొగ్గి వినడం అని అర్థం. ఇక్కడ దాని భావం సుమ ధుర స్వరంతో ఖుర్‌ఆన్ పారాయణం చేసేవాని పట్ల దేవుడు ప్రసన్నుడయి అతని ఆచరణను అంగీకరిస్తాడని.

(సహీహ్ బుఖారీలోని ఖుర్‌ఆన్ మహాత్యాల ప్రకరణం- సహీహ్ ముస్లింలోని ప్రయాణీకుల నమాజ్ ప్రకరణం)

١٠٠٥ ـ وعن أَبي موسى الأشْعَرِيِّ رضيَ اللهُ عنهُ أنَّ رسولَ اللهِ ﷺ قالَ لهُ: «لَقَدْ

1005. హజ్రత్ అబూ మూసా అష్అరీ (రజి) కథనం ప్రకారం దైవప్రవక్త (సల్లం)

أُوتِيتَ مِزْمَاراً مِنْ مَزَامِيرِ آلِ دَاوُدَ» متفقٌ عليه. وفي رواية لمسلم: أنَّ رسولَ الله ﷺ قالَ لَهُ: «لَوْ رَأَيْتَنِي وَأَنَا أَسْتَمِعُ لِقِرَاءَتِكَ الْبَارِحَةَ».

తనతో ఇలా అన్నారు: నీకు హజ్రత్ దావూద్ (అలైహి) గారి స్వర మాధుర్యంలో ఒక భాగం ప్రసాదించబడింది. (బుఖారీ-ముస్లిం)

ముస్లింలోని వేరొక ఉల్లేఖనం ప్రకారం దైవప్రవక్త (సల్లం) తనతో ఇలా కూడా అన్నారు: నిన్న రాత్రి నువ్వు ఖుర్ఆన్ పారాయణం చేస్తుండగా నేను విన్నాను. అప్పుడు నువ్వు, నన్ను చూసినట్లయితే (చాలా సంతోషించేవాడివి).

*(సహీహ్ బుఖారీలోని ఖుర్ఆన్ మహత్యాల ప్రకరణం- సహీహ్ ముస్లింలోని ప్రయాణీకుల నమాజ్ ప్రకరణం)*

## ముఖ్యాంశాలు

మధురమైన కంఠం, ఇంపైన స్వరం నిజంగానే ఎంతో అమూల్యమైన దైవానుగ్రహాలు. దైవం తాను కోరినవారికి వాటిని ప్రసాదిస్తాడు. అలాంటి మహదనుగ్రహాలకు నోచుకున్నవారు చాలా అదృష్టవంతులు. ఆ అనుగ్రహానికి కృతజ్ఞతగా వారు ప్రజల ముందు ఖుర్ఆన్ పారాయణం చేసి వారిని ధర్మం వైపునకు పిలవటానికి ప్రయత్నించాలి. అంతేగాని ధనం కూడబెట్టుకునే ఉద్దేశ్యంతో, అశ్లీల ప్రచారానికి పూనుకొని అలాంటి మహత్తరమైన అనుగ్రహాన్ని దుర్వినియోగం చేసుకోకూడదు.

١٠٠٦ - وعن الْبَرَاءِ بنِ عَازِبٍ رضيَ اللهُ عنهمَا قالَ: سَمِعْتُ النبيَّ ﷺ قَرَأَ فِي الْعِشَاءِ بِالتِّينِ وَالزَّيْتُونِ، فَمَا سَمِعْتُ أَحَداً أَحْسَنَ صَوْتاً مِنْهُ. متفقٌ عليه.

1006. హజ్రత్ బరా బిన్ ఆజిబ్ (రజి) కథనం: నేనొకసారి దైవప్రవక్త (సల్లం) ఇషా నమాజ్‌లో 'వత్తీన్ వజ్జైతూన్...." సూరా పఠిస్తుండగా విన్నాను. ఆయనంతటి మధురస్వరంతో ఖుర్ఆన్ పారాయణం చేసినవారిని నేనెన్నడూ చూడలేదు. (బుఖారీ-ముస్లిం)

*(సహీహ్ బుఖారీలోని అజాన్ ప్రకరణం- సహీహ్ ముస్లింలోని నమాజ్ ప్రకరణం)*

## ముఖ్యాంశాలు

దైవప్రవక్త (సల్లం)కు మొత్తం ఖుర్‌ఆన్ కంఠస్థం కావటంతోపాటు, ఆయన దాన్ని మధురాతి మధురంగా పారాయణం కూడా చేసేవారనడానికి ఈ హదీసు ఒక మచ్చుతునక. దేవుడు ఆయనకు ఎంతో ఇంపైన స్వరాన్ని అనుగ్రహించాడు. దాన్ని ఆయన ధర్మసందేశ ప్రచారం కోసం, ప్రజలకు ఖుర్‌ఆన్ సందేశం అందజేయటం కోసం వినియోగించేవారు.

1007. హజ్రత్ అబూ లుబాబా బషీర్ బిన్ అబ్దుల్ ముంజిర్ (రజి) కథనం ప్రకారం దైవప్రవక్త (సల్లం) ఈ విధంగా ప్రవచించారు: ఖుర్‌ఆన్‌ను ఇంపుగా పారాయణం చేయనివాడు మాలోని వాడుకాడు (అతను మా పద్ధతిని అనుసరించట్లేదు). (అబూదావూద్ దీన్ని ఉత్తమ ఆధారాలతో వెలికి తీశారు.)

١٠٠٧ ـ وعنْ أبي لُبَابَةَ بَشيرِ بنِ عبدِ المُنْذرِ رضيَ اللهُ عنهُ، أنَّ النبيَّ ﷺ قال: «مَنْ لَمْ يَتَغَنَّ بِالْقُرْآنِ فَلَيْسَ مِنَّا» رواه أبو داود بإسنادٍ جيد. ومَعنى «يَتَغَنَّى»: يُحَسِّنُ صَوْتَهُ بِالْقُرْآنِ.

*(సుననె అబూదావూద్‌లోని నమాజ్ ప్రకరణం)*

1008. హజ్రత్ ఇబ్నె మస్‌వూద్ (రజి) కథనం: ఒకసారి దైవప్రవక్త (సల్లం) నాతో మాట్లాడుతూ, "(ఇబ్నె మస్‌వూద్!) నాకు ఖుర్‌ఆన్ చదివి వినిపించు" అని కోరారు. దానికి నేను, "దైవప్రవక్తా! ఖుర్‌ఆన్ అవతరించింది మీపైనే కదా! అలాంటప్పుడు మీకు నేను ఖుర్‌ఆన్ చదివి వినిపించటమేంటి?" అని ఆశ్చర్యపోతూ అడిగాను. "(ఎందుకో!) నాకు ఇతరుల ద్వారా ఖుర్‌ఆన్ పారాయణం వినాలనిపిస్తోంది" అని అన్నారాయన. అప్పుడు నేను, 'నిసా' సూరా పారాయణం చేయటం

١٠٠٨ ـ وعنِ ابنِ مسعودٍ رضيَ اللهُ عنهُ قالَ: قالَ لي النَّبيُّ ﷺ: «اقْرأْ عَلَيَّ الْقُرْآنَ»، فَقُلْتُ: يا رَسُولَ اللهِ! أَقْرأُ عَلَيْكَ وَعَلَيْكَ أُنْزِلَ؟! قال: «إِنِّي أُحِبُّ أَنْ أَسْمَعَهُ مِنْ غَيْرِي» فَقَرَأْتُ عَلَيْهِ سُورَةَ النِّسَاءِ حَتَّى جِئْتُ إِلَى هذه الآيةِ: ﴿ فَكَيْفَ إِذَا جِئْنَا مِن كُلِّ أُمَّةٍ بِشَهِيدٍ وَجِئْنَا بِكَ عَلَىٰ هَٰؤُلَاءِ شَهِيدًا ﴾ قال: «حَسْبُكَ الآنَ» فَالْتَفَتُّ إِلَيْهِ، فإذا عَيْنَاهُ تَذْرِفَانِ. متفقٌ عليه.

మొదలెట్టాను. అలా నేను పారాయణం చేస్తూ, "మేము ప్రతి అనుచర సమాజం నుండి ఒక సాక్షిని తెచ్చి, నిన్ను (అంటే ముహమ్మద్ ప్రవక్తను) వారందరికీ సాక్షిగా నిలబెట్టినప్పుడు వీరి పరిస్థితి ఏమవుతుంది?" అనే సూక్తి దగ్గరికి చేరుకోగానే "ఇక చాలు ఆపెయ్యి" అన్నారాయన. నేను తలపైకెత్తి చూస్తే ఆయన కళ్ళ వెంబడి కన్నీటి ధారలు ప్రవహిస్తున్నాయి. *(బుఖారీ-ముస్లిం)*

*(సహీహ్ బుఖారీలోని వ్యాఖ్యానాల ప్రకరణం- సహీహ్ ముస్లింలోని ప్రయాణీకుల నమాజ్ ప్రకరణం)*